క్లుప్తంగా

గురుకులంలో స్పాట్ అడ్మిషన్లు

హుస్నాబాద్‌రూరల్: జిల్లెలగడ్డలో గిరిజన గురుకుల బాలుర కళాశాలలో మిగిలిన సీట్ల భర్తీకి గురువారం స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ఆర్‌సీఓ వెంకటేశ్వరరాజు మంగళవారం తెలిపారు. ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం బైపీసీ17, అయిదో తరగతి 4, ఆరో తరగతి 8, అలాగే ఏడో తరగతిలో9, ఎనిమిదో తరగతి 5, 9వ తరగతిలో 13 సీట్లు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఆసక్తిగల విద్యార్థులు గురువారం కళాశాలకు వచ్చి ప్రవేశం పొందవచ్చని, ఇతర సమాచారం కోసం 83339 25361కు ఫోన్‌చేసి సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

బీజేపీ జెండాను ఎగుర వేయాలి

ఎంపీ రఘునందన్‌రావు



రఘునందన్‌రావును కలిసిన నేతలు

దుబ్బాక: వచ్చే స్థానిక ఎన్నికల్లో బీజేపీ జెండాను ఎగురవేయాలని ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు సూచించారు. మంగళవారం నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు ఢిల్లీలో ఎంపీ రఘునందన్‌రావును కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రస్తుత పరిస్థితులను ఆయనకు వివరించారు. కార్యకర్తల గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. కార్యకర్తలు, నాయకులకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కలిసిన వారిలో నియోజకవర్గ కన్వీనర్ ఎస్ఎన్ చారి, బోయ రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

సంప్రదాయాలకు ప్రతీక సీత్లా పండుగ



బోనాలతో తరలివస్తున్న మహిళలు

అక్కన్నపేట(హుస్నాబాద్): బంజారాల సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సీత్లా పండుగ అని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జంగపల్లి అయిలయ్య, గిరిజన నేత ధరావత్ తిరుపతినాయక్ అన్నారు. అక్కన్నపేట మండలం మసిరెడ్డితండా, మల్‌చెర్వుతండా, గండిపల్లి గ్రామాల్లో మంగళవారం గిరిజనులు శీత్లా పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తండా శివారులో ప్రతిష్ఠించిన అమ్మవార్ల వద్దకు డప్పుచప్పుల నడుమ గిరిజన సంప్రదాయ దుస్తులతో నృత్యాలు చేసుకుంటూ తరలివెళ్లారు. పంటలు సమృద్ధిగా పండాలని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు పేరు మార్చొద్దు: ఆర్యవైశ్య నేతలు



నిరసన తెలుపుతున్న ఆర్యవైశ్యులు

హుస్నాబాద్‌రూరల్: తెలుగు విశ్వదాలయానికి పొట్టి శ్రీరాములు పేరు మార్పు ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని ఆర్యవైశ్య సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మల్లెచెట్టు చౌరస్తాలో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నిరసన తెలిపారు. సంఘం నాయకులు మాట్లాడుతూ తెలుగుభాషా రాష్ట్రాల ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు చేసిన పోరాటం మరువలేనిదన్నారు. కార్యక్రమంలో కొత్త శ్రీనివాస్, రాజు, మంచాల శ్రీనివాస్, కృష్ణమూర్తి, సందీప్‌కుమార్ పాల్గొన్నారు.

సహకార సంఘం సభ్యత్వాల కోసం ఆందోళన

కొండపాక(గజ్వేల్): ప్రాథమిక సహకార సంఘంలో సభ్యత్వం ఇవ్వడానికి సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారని పలువురు రైతులు కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రైతులు బొద్దుల తిరుపతి, మల్లయ్య మాట్లాడుతూ సభ్యత్వాల కోసం దరఖాస్తు చేసుకున్నా కుంటి సాకులు చెబుతున్నారన్నారు. తమకు అనుకూలంగా ఉన్న వారికి మాత్రమే తొందరగా సభ్యత్వాలు ఇస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని సహకార సంఘం డీసీఓ కరుణ దృష్టికి తీసుకెళ్ళగా ఆమె స్పందించి పట్టాదార్ పాస్‌పుస్తకం ఉన్న రైతులందరికీ సభ్యత్వాలు అందిస్తామంటూ హామీ ఇచ్చారు.



సిద్దిపేటఎడ్యుకేషన్: నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్



సిద్దిపేటజోన్: పూలమాల వేస్తున్న మాజీ చైర్మన్, వైస్ చైర్మన్‌లు



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాలలో..

రాష్ట్ర సాధనలో జయశంకర్ పాత్ర కీలకం

- ఘనంగా జయంతి వేడుకలు
- నేతలు, అధికారుల నివాళులు

జిల్లావ్యాప్తం ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీలు, సంఘాల నాయకులు, అధికారులు వివిధ ప్రాంతాల్లో ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివిధ పార్టీల నాయకులు, అధికారులు తెలంగాణ సాధనలో జయశంకర్ చేసిన కృషిని ప్రశంసించారు. ఆయన పాత్ర చాలా కీలకం అని కొనియాడారు.



సిద్దిపేటకమాన్: జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పోలీసు అధికారులు



మిరుదొడ్డి(దుబ్బాక): బీఆర్ఎస్ నాయకుల నివాళులు



సిద్దిపేటజోన్: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..



జగదేవ్‌పూర్(గజ్వేల్): నివాళులర్పిస్తున్న అధికారులు

పీఆర్టీయూతోనే సమస్యల పరిష్కారం

- ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించిన ఘనత పీఆర్టీయూకే దక్కుతుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇందిరానగర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిద్దిపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పారుపల్లిలలో పీఆర్టీయూ సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన బదిలీలు, పదోన్నతులలో ద్వారా ఉపాధ్యాయులకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఎస్‌జీటీలు, భాషాపండితులు, పీఈటీ, స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించినట్టు తెలిపారు. మరో రెండు మూడు రోజుల్లో గెజిటెడ్ హెచ్ఎంలకు పదోన్నతులు కల్పించనున్నట్లు చెప్పారు. రిలీవ్‌కాని ఎస్‌జీటీలను కూడా త్వరలోనే విడుదల చేస్తారని, పెండింగ్‌లో ఉన్న కరువు భత్యాలు, పీఆర్సీ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇలాంటి అనేక సమస్యల పరిష్కరణలో పీఆర్టీయూ కృషి చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శశిధర్‌శర్మ, ప్రధాన కార్యదర్శి మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు మల్లారెడ్డి, రాష్ట్ర బాధ్యులు బాపురెడ్డి, లక్ష్మణ్, ప్రభు, రజనీకాంత్‌రెడ్డి, రామచంద్రం, దశరథం, సుజాత, రమాదేవి, మంజుల తదితరులు పాల్గొన్నారు.



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): నమోదు కార్యక్రమంలో పాల్గొన్న రఘోత్తంరెడ్డి, ఉపాధ్యాయులు

త్వరలో ఏకీకృత సర్వీసు

హుస్నాబాద్‌రూరల్/అక్కన్నపేట(హుస్నాబాద్): ఉపాధ్యాయుల సమస్యలు పీఆర్‌టీయుతోనే పరిష్కారమవుతాయని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు శశిధర్‌శర్మ అన్నారు. మంగళవారం అక్కన్నపేట, హుస్నాబాద్ మండలాల్లో సంఘం సభ్యత్వ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో ఏకీకృత సర్వీసు సాధించి ఉపాధ్యాయులకు ఎంఈఓ, డైట్ ఇప్పిస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలు, 50శాతం ఫిట్‌మెంట్‌ను ఇప్పించడానికి సంఘం కృషి చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో కిషన్‌నాయక్, రేమిడి లింగారెడ్డి, ఇనగాల ప్రసాద్, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

నీటిని వృథా చేయొద్దు



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల, కమిషనర్

- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం
- మున్సిపల్ చైర్‌పర్సన్, ఇన్‌చార్జి కమిషనర్

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట)/వర్గల్(గజ్వేల్)/హుస్నాబాద్/బెజ్జంకి(సిద్దిపేట)/దుబ్బాకరూరల్/చిన్నకోడూరు(సిద్దిపేట)/నంగునూరు(సిద్దిపేట)/దుబ్బాక/హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏసీపీ మొక్కలు నాటారు. సీఐ కె.శ్రీనివాసస్, ఎస్ఐ మహేశ్ తదితరులు పాల్గొన్నారు. తాగునీరు, వర్షపు నీటిని వృథా చేయకుండా కాపాడుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల, ఇన్‌చార్జి కమిషనర్ ప్రేరణ పిలుపునిచ్చారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని 2, 18, 19 వార్డులలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. వార్డు పరిధిలో పర్యటిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక బాలజీ టాకీస్ ఆవరణలోని నీటి ట్యాంకును శుభ్రపరిచి, బ్లీచింగ్ వేశారు. వాటర్ ట్యాంక్ చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. అనంతరం వాటర్ ట్యాంక్ ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కనకరాజు, మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, కౌన్సిలర్‌లు గ్యాదరి రవీందర్, చంద్రం, సుందర్, శేఖర్, అంజి, బందారం రాజు, కో ఆప్షన్ సభ్యుడు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు. వర్గల్, గిర్మాపూర్, శాకారం గ్రామాలలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మి, వర్గల్ మండల స్పెషలాఫీసర్ కవిత తదితరులు పాల్గొన్నారు. హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో సాయినాథ్ మున్సిపల్ అధికారులు, వార్డు ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, ఏఈ సాయిప్రణీత్ పాల్గొన్నారు. బెజ్జంకి మండలంలోని గాగిళ్లాపూర్‌లో రెండో రోజు జరిగిన కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రమేశ్, మండల ప్రత్యేక అధికారి వరదారెడ్డి, ఎంపీడీఓ ప్రవీణ్, సూపరింటెండెంట్ ఆంజనేయులు, ఎంపీఓ మంజుల తదితరులు పాల్గొన్నారు. దుబ్బాక రూరల్ మండలంలోని పద్మనాభునిపల్లి, పోతారెడ్డిపేట, చిట్టాపూర్, తాళ్లపల్లి, రామేశ్వరంపల్లి, చిన్న నిజాంపేట గ్రామాలలో మండల ప్రత్యేక అధికారి తనూజ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఎంపీడీఓ భాస్కర్ శర్మ, ఎంపీఓ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని చంద్లాపూర్ శివారులోని రంగనాయక బీ ఫార్మసీ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను పాల్గొని మాట్లాడారు. ఎస్ఐ బాలకృష్ణ, కళాశాల బోర్డు డైరెక్టర్స్ సుకేశ్‌రెడ్డి, ప్రద్యుమ్న, ప్రిన్సిపాల్ డా.పరమేశ్వర్ పాల్గొన్నారు. నంగునూరు మండలంలోని పాలమాకుల, రాంపూర్ గ్రామాల్లో డీపీఓ దేవకిదేవి మొక్కలు నాటారు. దుబ్బాక మున్సిపాల్టిలోని పలువార్డులలో మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత వాటర్ ట్యాంకులను శుభ్రం చేయించారు. కమిషనర్ రమేశ్‌కుమార్, కౌన్సిలర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

గుర్తు తెలియని మృత దేహం

కొండపాక(గజ్వేల్): గుర్తు తెలియని మృతదేహాన్ని గుర్తించినట్టు త్రీటౌన్ పోలీసులు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ మండలంలోని దుద్దెడ శివారులోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమీపంలో రాజీవ్ రహదారి ప్రక్కన గుర్తించామన్నారు. మృతుడి ఒంటిపై ఎరుపురంగు షర్టు, బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్ ఉందని, మృత దేహాన్ని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీలో భద్రపర్చామని చెప్పారు. ఆచూకీ తెలిసివారు 87126 67317 నంబరును సంప్రదించాలని కోరారు.

విద్యుత్ షాక్‌తో పాడిగేదె బలి



మృతి చెందిన పాడిగేదె

కొండపాక(గజ్వేల్): విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి చెందిన ఘటన మండలంలోని బందారంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన దుబ్బాల యాదయ్య దినచర్యలో భాగంగా గేదెలను బీడు భూముల్లో మేత కోసం వదిలాడు. ఈ క్రమంలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఉన్న విద్యుత్తు తీగకు తగిలి షాక్‌తో ఓ గేదె అక్కడికక్కడే మృతి చెందింది. దాని విలువ సుమారు రూ.70వేలు ఉంటుందని ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని రైతు కోరాడు.

11 మంది బైండోవర్

మద్దూరు(హుస్నాబాద్): ఓ కుటుంబాన్ని కుల బహిష్కరణ చేసిన 11మందిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్ఐ షేక్ మహబూబ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రేబర్తికి చెందిన ఒగ్గు నర్సయ్య తనను బహిష్కరించారని కుల పెద్దలపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో బాధితుడిపై కుల సంఘం పెద్దలు వజ్జపు ఉప్పలయ్య, బెల్లపు యాదయ్య, ఒగ్గు మల్లేశం, ఓజయ్య, శవల్ల బాలమల్లు, వజ్జల పెద్ద రాజయ్య, ఈరి నరేశ్, రవి, బియ్య మహేశ్, ఈరి లింగయ్య ఆదివారం దాడి చేశారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ వారిని తహసీల్దార్ సంజీవ్ ఎదుట బైండోవర్ చేశారు.

డంప్ చేసిన ఇసుక సీజ్

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని తంగళ్ళపల్లి శివారులో ఏఎస్ఆర్ బ్రిక్స్ కంపెనీ సమీపంలో తిప్పారపు నవీన్‌చారి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా అక్రమంగా నిలువ చేసిన ఇసుకను మంగళవారం టాస్క్ ఫోర్స్, పోలీసులు సీజ్ చేశారు. ఈ ఇసుక దాదాపు 150టన్నుల ఉంటుందని పోలీసులు అంచనా వేశారు.

ధరణి ఆపరేటర్ సస్పెన్షన్

చిన్నకోడూరు(సిద్దిపేట): చిన్నకోడూరు తహసీల్దార్ కార్యాలయంలో ధరణి ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న సంధ్యను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ మను చౌదరి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. సంధ్య గతంలో మిరుదొడ్డి, నారాయణరావుపేట మండలాల్లో ధరణి ఆపరేటర్‌గా పనిచేశారు. నెల రోజుల క్రితం బదిలీపై చిన్నకోడూరు తహసీల్దార్ కార్యాలయంలో ఆపరేటర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ విషయమై తహసీల్దార్ జయలక్ష్మిని వివరణ కోరగా ఆపరేటర్‌పై కలెక్టర్‌కు పలు ఫిర్యాదులు వచ్చాయని, ఈ క్రమంలోనే ఆమెను సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

పేదల సంక్షేమానికే పథకాలు

- ఎమ్మెల్యే సత్యనారాయణ

బెజ్జంకి(సిద్దిపేట): పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా వైద్య సహాయం కోసం సీఎంఆర్ఎఫ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన వారందరికీ రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్డులందించి వైద్య చికిత్సలు చేయించనున్నట్లు తెలిపారు. మండలంలోని 92 మంది లబ్ధిదారులకు రూ.24.52లక్షలు చెక్కు లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి వరదారెడ్డి, ఎంపీడీఓ ప్రవీణ్, నాయకులు ఒగ్గు దామోదర ముక్కిస రత్నాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలలో పోషకాలు ఎక్కువ



గజ్వేల్‌రూరల్: మాట్లాడుతున్న సాయికిరణ్



గజ్వేల్: మాట్లాడుతున్న వైద్యురాలు ఆశ

- డాక్టర్ సాయికిరణ్

తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మంగళవారం జిల్లావ్యాప్తంగా పలు గ్రామాలు, పట్టణాలలోని ఆస్పత్రులు, అంగన్‌వాడీ కేంద్రాలలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు, నేతలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొని మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

గజ్వేల్‌రూరల్/దుబ్బాకరూరల్/చిన్నకోడూరు(సిద్దిపేట)/నంగునూరు(సిద్దిపేట)/గజ్వేల్: గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ సాయికిరణ్ మాట్లాడుతూ తల్లిపాలలో పోషకాలు ఎక్కువగా ఉంటాయని, బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు తల్లిపాలనే పట్టించాలన్నారు. కార్యక్రమంలో సీడీపీఓ సరిత, డాక్టర్ త్రివేణి, ఆసుపత్రి సిబ్బంది, లయన్స్ క్లబ్ సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. దుబ్బాకరూరల్ మండలంలోని గంభీర్ పూర్ అంగన్వాడీ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో సీడీపీఓ ఎల్లయ్య, సూపర్‌వైజర్ చంద్రకళ, వెంకట ప్రసాద్, ఏఎన్ఎం జయంతి, మాధవి తదితరులు పాల్గొన్నారు. చిన్నకోడూరు ప్రాథమిక పాఠశాల హెచ్ఎం దేవయ్య ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహించారు. పంచాయితీ కార్యదర్శి రమేశ్, అంగన్‌వాడీ టీచర్ శారద తదితరులు పాల్గొన్నారు. నంగునూరు సురభి మెడికల్ కళాశాల నర్సింగ్ విద్యార్థినులు పాలమాకులలో మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, తల్లులు, గర్భినులకు పండ్లు, డ్రైఫ్రూట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల సీఈఓ డా. ప్రవీణ్ కుమార్, కమ్యూనిటీ మెడిసిన్ హెచ్ఓడీ డా.సాయి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బతాయి, ఏఓ అమృత్‌పాల్‌సింగ్, పీఆర్ఓ పరశురాములు, రాజేశ్, కార్యదర్శి సెక్రటరీ అనిత, ఏఈఓ అశోక్ తదితరులు పాల్గొన్నారు. గజ్వేల్ మండలం రిమ్మనగూడలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో హంస హోమియోపతి మెడికల్ కాలేజ్ అండ్ రీసెర్చ్ సెంటర్ వైద్యురాలు ఆశ పాల్గొన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రజని, పద్మ, ఐశ్వర్య, సుష్మ, సుమ తదితరులు పాల్గొన్నారు.

చెక్ డ్యామ్‌లో మోటార్లు పెట్టొద్దు

సిద్దిపేటరూరల్: గోపులాపూర్‌కు చెందిన చెక్ డ్యామ్‌లో రైతులు మోటార్లు వేయకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ నారాయణరావుపేట మండలం గోపులాపూర్ ముదిరాజు కులస్తులు మంగళవారం ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా పది మంది రైతులు డ్యామ్‌లో మోటార్లువేసి తమ పంటలకు సాగు నీరు అందిస్తున్నారన్నారు. దీనివల్ల మిగతా రైతులకు నష్టం వాటిల్లుతోందని వాపోయారు. విద్యుత్ షాక్‌తో అలాగే చేపలు చనిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సుధాకర్, దేవయ్య, రాజు, పరశురాములు పాల్గొన్నారు.

సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి

- సీఐ ఉపేందర్

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, అవసరానికి మించి సెల్‌ఫోన్‌లతో గడపకుండా చదువుపై మనస్సు నిమగ్నం చేయాలని టూటౌన్ సీఐ ఉపేందర్ సూచించారు. మంగళవారం పారుపల్లి ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలు, మహిళా చట్టాలు, మత్తు పదార్థాలతో కలిగే నష్టాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ మన తప్పిదాల వల్లే సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దని, గూగుల్ పే, ఫోన్ పేద్వారా డబ్బులు పంపించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడితే 1930కు కాల్‌చేసి ఫిర్యాదు చేయాలని చెప్పారు. హెచ్ఎం భూపాల్ రెడ్డి, కిషన్ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సీఐ తదితరులు

సంక్షిప్త వార్తలు

సిమెంట్ లోడ్ లారీ బోల్తా

కొండపాక(గజ్వేల్): సిమెంట్ లోడ్ ట్యాంకర్ లారీ బోల్తా పడిన ఘటన కొండపాక మండలంలోని దుద్దెడ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. సిద్దిపేట నుంచి సిమెంట్ లోడ్ ట్యాంకర్ లారీ హైదరాబాద్ వైపునకు వెళ్తోంది. రాజీవ్ రహదారిపై దుద్దెడ గ్రామానికి రాగానే మలుపు వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఏం జరగలేదు. త్రీటౌన్ ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

వసతి గృహం కోసం వినతి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): గజ్వేల్ పట్టణ కేంద్రంలో మహిళా కళాశాలకు అనుబంధంగా మరో వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి కోరారు. మంగళవారం జిల్లా ఎస్సీ సంక్షేమశాఖ అధికారి కవితకు వినతి పత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మధు, వినయ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెరేడ్ నిర్వహణకు సాయం

కొండపాక(గజ్వేల్): హైదారాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్స్‌లో ఆగస్టు 15న జరిగే స్వాతంత్ర్య వేడుకలలో పాల్గొనేందుకు శిక్షణ పొందుతున్న హైస్కూల్ విద్యార్థులకు పీఎస్ఆర్ ట్రస్టు నిర్వహకుడు పొల్కంపల్లి నరేందర్ ఏర్పాట్లు చేస్తున్నారు. కవాతు కోసం అవసరపడే నమూనా ఆయుధాలు, ఇతర సామగ్రిని రూ.70వేలతో కొనుగోలుచేసి తొగుట సీఐ లతీఫ్ ఆధ్వర్యంలో హెచ్ఎం సత్తయ్యకు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోండి

దుబ్బాకటౌన్: పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న మాస్టర్ మైండ్స్ పాఠశాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ స్వయా జిల్లా నాయకుడు స్వామి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ అనుమతి లేకున్నా అడ్మిషన్లు స్వీకరించి తరగతులు నడుపుతున్నారన్నారు. అలాగే పాఠ్య పుస్తకాలను ఇష్టానుసారంగా అమ్ముతూ, వేలల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని వాపోయారు.

పోస్టర్ ఆవిష్కరణ

సిద్దిపేటజోన్: సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా మంగళవారం గౌడ సంఘం ప్రతినిధులు పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ప్రకాశ్‌గౌడ్, సునీల్ గౌడ్, సత్యం, వినోద్, సతీశ్, భాస్కర్, ధీరజ్, రాహుల్ పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వృద్ధుడి అప్పగింత

హుస్నాబాద్: మతిస్థిమితం కోల్పోయి సంచరిస్తున్న ఓ వృద్ధుడిని పోలీసులు ఆయన కుటుంబ సభ్యులకు అప్పగించారు. పట్టణంలో ఓ వృద్ధుడు సంచరిస్తున్న విషయాన్ని స్థానికులు సీఐ శ్రీనివాస్‌కు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన సోషల్ మీడియా ద్వారా ఆచూకీ తెలుసుకుని అప్పగించారు.

శ్రావణమాసం సందడి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): శ్రావణమాసంలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే రేణుక ఎల్లమ్మ ఆలయం, శ్రీవాసవీకన్యకా పరమేశ్వరి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైశ్య భవనంలో గల కన్యకాపరమేశ్వరి అమ్మవారికి 108 మంది మహిళల భక్తులతో పారాయణం చేశారు. కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దీంతో ఆలయ ప్రాంగణం అమ్మవారి నామస్మరణతో మార్మోగింది.



పారాయణం చేస్తున్న మహిళలు